# ఘనంగా బాబు జగజ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి వేడుకలు



**పీలేరు, జూలై 06 ప్రభాతవార్త:**
స్థానిక యల్లమంద క్రాసు నందు బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీయస్, మాలమహానాడు నాయకులు ఆధ్వర్యంలో శనివారం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా నాయకులు సు సుధాకర్‌బాబు, సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య, మాలమహానాడు ఐక్యవేదిక నాయకులు గుర్రంనారాయణలు మాట్లాడుతూ ఈసమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ భారత ఉప ప్రధాని వ్యవసాయ రంగంలో నూతన మార్పులు తీసుకొచ్చినటువంటి గొప్ప మేధావి, భావి తరాలకు ఉపయోగపడే విధంగా ఆయన ఆలోచన విధానాన్ని ఆశయాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి అట్టడుగు వర్గాలని చైతన్యపరచాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాయకులు బొమ్మల కుమారి యువనాయకులు జగదీష్, నవీన్‌కుమార్, ఎమ్మార్పీయస్, ఎంఎస్పీ నాయకులు ప్రేమ్‌కుమార్, తిమ్మయ్య, ప్రసాద్, హరినాథ, కష్ణ, శ్రీనివాసులు, జిల్లా నాయకులు వెంకటరమణ, రమణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలసిన వైవీయూ కులసచివులు

**వైవీయూ, జూలై 06, ప్రభాతవార్త:**



జిల్లా నూతన కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రగతి గురించి వివరించారు. అలాగే వైవీయూను సందర్శించాలని కోరారు. విశ్వవిద్యాలయంలో కోర్సులు, విద్యార్థుల గురించి కలెక్టర్ వాకబు చేశారు. కచ్చితంగా విజిట్ చేస్తానన్నారు.

# మంత్రిని కలిసిన తాజ్‌హోటల్ అధినేత

**మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :**



రాష్ట్ర రవాణాశాఖామంత్రి మండిపల్లె రామప్రసాద్‌రెడ్డిని మదనపల్లెకు చెందిన తాజ్‌హోటల్ అధినేత, సీనియర్ టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్, మైనార్టీ నాయకులు పఠాన్‌ఖాదర్‌ఖాన్ కలిశారు. శనివారం ఆయనను కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మదనపల్లె అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని తెలిపారు. రవాణా, క్రీడాశాఖకు సంబంధించి అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. తెలుగుయువత నాయకులు పఠాన్‌మహబూబ్‌ఖాన్, అయూబ్‌బాషా, కొత్తఇండ్లు బాబాజాన్, చంటి, శివకుమార్ పాల్గొన్నారు.

# నూతన కలెక్టరును కలిసిన యువ నేత హరీష్



**కడప వైద్యవిభాగం, జులై 6, ప్రభాతవార్త:**
బహుజన సంక్షేమ సమితి రాష్ట్ర యువజన అధ్యక్షులు ఇరగదిండ్ల హరీష్ కుమార్ శనివారం కడప జిల్లా నూతన కలెక్టరు లోతేటి శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గౌతమ బుద్ధిని చిత్రపటాన్ని బహూకరించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కడప జిల్లాలో బహుజనుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టరునడు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర యువజన అధ్యక్షులు బుక్కే నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వేణుగోపాల్ నాయక్, బహుజన సంక్షేమ సమితి జిల్లా నాయకులు ఇరగదిండ్ల హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

# కలెక్టరుకు ఘన సన్మానం

**కడప వైద్యవిభాగం, జులై 6, ప్రభాతవార్త:**



కడప జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన లోతేటి శివ:కర్‌ను సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ శనివారం ఘనంగా సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సలావుద్దీన్ సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. సలావుద్దీన్ మాట్లాడుతూ కడప జిల్లా కలెక్టర్లుగా పనిచేసిన ఎంతో మంది మంచి పేరు సాధించారని మీరు కూడా జిల్లా ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి పథంలో జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# విషద్రావణం తాగి వ్యక్తి ఆత్మహత్యా యత్నం

**ప్రొద్దుటూరు క్రైం, జులై 6, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణం బాలాజీనగర్‌కకు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి శనివారం విష ద్రావణం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ద్విచక్ర వాహనం కుదవ విషయంలో టుటౌన్ పోలీసు స్టేషన్‌కు పిలిపించిన ఎస్సై రామకృష్ణ స్టేషన్‌లో కొట్టాడని మనస్తాపం చెందిన విష ద్రావణం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు విష్ణువర్ధన్‌ను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రిలో చేర్పించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి





**చిన్నమండెం, జూలై 6, ప్రభాతవార్త :**
స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం జాతీయ సేవా పథకం యూనిట్ 182 ఆధ్వర్యంలో ఏక్ ఫేడ్ మమా కా నామ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వృక్షో రక్ష రక్షిత అని మన పెద్దలు చెప్పిన విధంగా సకాల వర్షాలు, స్వచ్ఛమైన గాలి, పర్యావరణ సమతుల్యతకు వృక్ష జాతులను కాపాడుకోవడం ద్వారా సమకూరుతుందని ప్రిన్సిపాల్ వి. రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తన పేరు మీద ఒక మొక్కను నాటితే అతి భావిసమాజంను, కాలుష్యం నుంచి కాపాడుతుందని అన్నారు. తన తల్లి వి. బసమ్మ పేరుమీద మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఎన్ఎస్ఎస్ పిఒ. నాగ నవీన్ కుమార్, సుబ్బరాయుడు కళాశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలు, కలుపును విద్యార్థుల సహాయంతో తొలగించి గ్రామ పెద్దల సహకారంతో మొక్కలను నాటడం జరిరగిందన్నారు.

# కలికిరి ఘనంగా జోనోసిస్ దినోత్సవం

**కలికిరి, జులై 6, ప్రభాతవార్త:**



మండలంలోని కలికిరి, మేడికుర్తి, పాలెం పంచాయతీల్లో శనివారం కలికిరి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.కె. వెంకట మునినాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ జనోసిస్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెంపుడు కుక్కలకు రెబీస్ టీకాలు, ఉచితంగా వేయడం జరిగింది. జంతువుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధులైన రెబీస్ బ్రూసెల్లో సిస్ ఆంత్రాక్స్, బర్డ్‌ఫ్లూ, హైడాటీ డోసెస్ పలు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేయడం జరిగింది. దీంతో కార్యక్రమం విజయవంతమైంది.


# నూతన కలెక్టరుకు వినతి..

**ప్రొద్దుటూరు క్రైం, జులై 6, ప్రభాతవార్త:**
కడప జిల్లా అభివృద్ధి వేధిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శివశంకర్ లోతేటిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కడప ఉక్కు పరిశ్రమ, ప్రొద్దుటూరు పాలకేంద్రం తిరిగి ప్రారంభించేందుకు సంబధిత అధికారులతో చర్చించి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో తగిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలల్పిస్తామని అందుకు మా వంతు సహకారం కచ్చితంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.




# ఇవి పంచుకుంటున్నారా..

**ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..**



స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.



**లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:..** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయో గించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.

**మూతలు ఉండేవి..** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.

**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.



ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

# బాలుడు అదృశ్యం

**చాపాడు, జూలై 06, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుంత చీపాడు గ్రామానికి చెందిన నీలపాల గౌతమ్ అనే బాలుడు (15) అదృశ్యమైనట్లు చాపాడు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే నీలపాల గంగయ్య అలియాస్ గణేష్, నాగలక్ష్మీ పెద్ద కుమారుడు గౌతమ్ మైదుకూరులోని మాంటిస్సోరి పాఠశాల యందు పదవ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం నుండి తమ కుమారుడు కనిపించకపోవడంతో శనివారం తల్లిదండ్రులు చాపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అదృశ్యం కేసు నమోదు చేసినట్లు చాపాడు పోలీసులు తెలిపారు.

# వైవీయూ బీఈడీ, ఎంఈడీ పరీక్షల తనిఖీ



**వైవీయూ, జూలై 06, ప్రభాతవార్త:**
యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో జరుగుతున్న బీఈడీ, ఎంఈడీ 2,4 సెమిస్టర్ పరీక్షలను వైవీయూ కులసచివులు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి తనిఖీ చేశారు. కడపలోని ఎస్వీ బీఈడీ కళాశాల, రాయచోటి శివార్లలో ఉన్న భారత్ బీఈడీ ఎంఈడి కళాశాల కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. కేంద్ర అబ్జర్వర్లు పరీక్షలను కేంద్రంలో ఉండి పర్యవేక్షించగా, విశ్వవిద్యాలయ హైపవర్ కమిటి బృందాలు అన్ని కేంద్రాల్లో 3,143 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్ ఈశ్వరరెడ్డి తెలిపారు.

# ఉపాధిలో మొక్కల పెంపకానికి పెద్దపీట

**తంబళ్లపల్లె, జులై 6, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండలంలో జరిగే ఉపాధి హామీ పనులలో భాగంగా రైతుల పొలాల్లో పండ్ల మొక్కలు నాటడానికి పెద్దపీట వేస్తున్నట్లు ఏపీవో అంజనప్ప పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఏపీడీ మధుబాబు ఆదేశాల మేరకు సన్నకారు రైతుల పొలాల్లో పండ్ల తోటల పెంపకం, పఊూల తోటలు, మునగ తోటలు, సిరికల్చర్, పొలం గట్ల మీద మొక్కల పెంపకం, డ్రిప్, రింగ్ బండ్, వండు మట్టి తోలుట, పాత బావుల పూడికతీత, షెడ్ల నిర్మాణం తదితర పనులు చేపట్టుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని 21 పంచాయతీలలో ఇంజినీరు రామన్న మరియు టెక్నికల్ అసిస్టెంట్లు సహకారంతో ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో కనబరిచిన అభివృద్ధి పనులపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. రైతులు సైతం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశంతో తాము అభివృద్ధి వైపు నడవాలని సూచించారు.

# డిప్యూటీ సీఎం పవన్‌తో ఓఎస్‌డీ మధుసూదన్

**తంబళ్లపల్లె, జులై 6, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండలం కోటకొండకు చెందిన రెవెన్యూ ఉద్యోగి గజ్జెల రామచంద్ర కుమారుడు గజ్జెల మధుసూదన్ గత ఐదేళ్ల క్రితం ఐపిఎస్‌లో ర్యాంకు సాధించి మండలంలోనే ఆదర్శంగా నిలిచాడు. మధుసూదన్ గతంలో నెల్లూరు, ధర్మవరం, అనంతపురం ప్రస్తుతం కడప ఆర్డీవోగా పని చేస్తున్నారు. తన విధి నిర్వహణలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా వ్యవహరించి నిజాయితీగా పని చేసిన మధుసూదన్ పనితీరును గమనించి రాష్ట్ర డిప్యూటీ సీఎం కొనెదల పవన్‌కల్యాణ్ మధుసూదన్‌ను తన ఓఎస్డీగా నియమించుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఓఎస్డీగా నియామకంపై ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ గజ్జెల రెడ్డప్పతో పాటు తంబళ్లపల్లె జనసేన నాయకులు, కార్యకర్తలు ఆర్డీవో మధుసూదన్‌ను అభినందించారు. శనివారం మధుసూదన్ స్వగ్రామం తంబళ్లపల్లె మండలం కోటకొండలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేస్తూ మధుసూదన్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి నిరుపేద ప్రజలకు న్యాయం చేయాలని ఆకాంక్షించారు.

# ఈనెల 10 నుంచి మహాభారత యజ్ఞం ప్రారంభం

**కలికిరి, జులై 6, ప్రభాతవార్త:**
కలికిరి–కలకడ రోడ్డు మార్గంలోని మహల్ రాజుపాల్లి గ్రామం మహల్ క్రాస్‌లో ఈనెల 10 నుంచి మహాభారత యజ్ఞం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమం మహాభారత వరపుత్రుడు సాత్విక్‌రెడ్డి మరియు రిటైర్డ్ వీఆర్వో మదన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనుంది. మహాభారత యజ్ఞంలో మహల్, గుండ్లూరు, తిమ్మాపురం, కలకడ తదితర పంచాయతీల ప్రజలు కూడా మహాభారత యజ్ఞంలో పాలు పంచుకోనున్నారు. పగటి హరికథ, బంగారుపాలెం మండలానికి చెందిన ఆలిండియా రేడియో అండ్ టీవీ ఆర్టిస్ట్ గానకోకిల బిరుదాంకితురాలు భాగవతారి రెడ్డికుమారి ద్వారా హరికథ, శ్రీ వెంకటేశ్వర నాట్యకళామండలి శ్రీ మల్లికా మేనేజర్ బఫూన్ దేవాల ఆధ్వర్యంలో రాత్రి నాటకాలు జరుగుతాయని ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని వారు కోరారు.

# సీఆర్పీ గుండె పోటుతో మృతి

**తంబళ్లపల్లె, జులై 6, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె సీఆర్పీ (క్లస్టర్ రీసోర్స్ పర్సన్) చంద్రశేఖర్(52) శుక్రవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. మదనపల్లికి చెందిన చంద్రశేఖర్ గత కొంత కాలంగా తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె సీఆర్పీగా పని చేస్తున్నారు. ఈ కోవలో శనివారం మదనపల్లి జడ్పీ హైస్కూల్లో సీఆర్పీలు, ఉపాధ్యాయులకు టూల్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. శిక్షణ మధ్యలో చంద్రశేఖర్‌కు గొంతులో నొప్పి రావడంతో వెంటనే అధికారులు అనుమతితో ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్సకు వెళ్లారు. అక్కడ డాక్టర్ వచ్చే లోపే చంద్రశేఖర్ గుండె పోటుతో మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆయన మృతికి సీఆంర్పీల సంఘం అధ్యక్షుడు గోవర్ధన్, జిల్లా అధ్యక్షుడు సుధాకర్, సీఎంఒ కరుణాకర్, తంబళ్లపల్లె ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, సహచర సీఆర్పీలు, ఉపాధ్యాయులు సంతాపం ప్రకటించి శ్రద్ధాంజలి ఘటించారు. చంద్రశేఖర్ కుటుంబానికి సీఆర్పీలు, ఉపాధ్యాయ సంఘాలు రూ.1.50లక్షలు ఆర్థిక సాయం అందించారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

**చిన్నమండెం, జూలై 6, ప్రభాతవార్త :**



మండలంలోని పడమటికోన గ్రామం కాలాడివాండ్లపల్లెకు చెందిన కాలాడి రవీంద్రారెడ్డి (50) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. ఇతను వ్యవసాయమే జీవనాధారంగా చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. బిడ్డలు ఇరువురు బిటెక్ విద్యాభ్యాసం చేస్తున్నారు. కుటుంబం కోసం ఎంతో కష్టపడి సంసారాన్నిన నెట్టుకొస్తున్న ఇంటి పెద్ద అకాల మరణం కావడంతో వారి కుటుంబంలో, గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ తప్పనిసరి



**వీరబల్లి, జులై06, ప్రభాతవవార్త :**

పెంపుడు జంతువులైన కుక్కలు కరిస్తే వాటి వల్ల మానవులకు ఏమీ కాకుండా ఉండేందుకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని వియల్ఓ డాక్టర్ జయప్రకాశ్ తెలిపారు. శనివవారం ఆయన అంతర్జాతీయ జూనేసెస్ డే సందర్భంగా మండలంలోని మట్లి పంచాయితీలోని పెంపుడు జంతువులైన కుక్కలకు వ్యాక్సినేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జెలై 6వ తేదీన జూనోసెస్ డే జరుపుకుంటామని అదే రోజున పెంపుడు జంతువుల యజమానులకు అవగాహన కార్యక్రమము నిర్వహిస్తామని తెలలిపారు. పెంపుడు జంతువులకు వివిధ రకాల వైరస్‌లు వల్ల సంక్రమిస్తున్న వ్యాధులను ఆంగ్లములో జూనోసెస్ అని అంటారని తెలిఎపారు. జూనోసెస్ అనేది అంటు వ్యాధుల వైరస్ బ్యాక్టీరియా మరియు పనాన్నజీవుల నడుండి మానవులకు జంతువులతో ప్రత్యక్షముగా గానీ, పరోక్ష తాకిడి వల్ల గానీ ఆహారముల ద్వారా వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ జులై6, 1885 లో జెనిటిక్ వ్యాధి అయిన రాబిస్ వైరస్ కు మొదటి వ్యాక్సిన్ విజయవంతంగా ఇచ్చిన రోజు కావునా జెలై6న ప్రపంచ జూనోసిస్ డేగా జరుపుకుంటారని తెలిపారు. ఆదునిక సమాజంలో ప్రతి ఇంటిలో దాదాపు పెంపుడు జంతువులైన కుక్కలు ఎక్కువగా కన్పిస్తున్నాయని అయితే పెంపుడు జంతువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోకపోతే అది మన ప్రణాలకు మొప్పు అని తెలిపారు. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి పెంపుడు జంతువులైన కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. అనంతరం ఆయన మట్లి యల్లంపల్లె, చందనవ్యాలీలోని పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ ఇచ్చారు.

## ప్రపంచ జోనోసెస్ డే నిర్వహణ



**మైదుకూరు జులై 6, ప్రభాతవార్త :**

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జంతువుల సంక్రమిత వ్యాదుల రోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులను సరైన పద్ధతుల్లో పెంచడం ద్వారా వాటినుండి వచ్చే అనేక వ్యాధులను నివారించవచ్చునని తెలియజేశారు. కావునా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్.సి.నరసింహ్మారావు 1885 జులై 6న లూయిస్ పాశ్చర్ మొట్టమొదటి సారిగా పిచ్చికుక్క కరిచిన బాలుడికి నిరోధక టీకా ఇచ్చి ప్రాణాలు కాపాడిన సంధర్భానికి గుర్తుగా ప్రపంచ జూనోసెస్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. జంతువులనుండి మానవులకు వ్యాధులు సంక్రమించకుండా సకాలంలో వ్యాది. నిరోధక టీకాలు వేయించుకోవడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అయ్యవారురెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, రాధారాం, అనూరాధ, అక్షీ, చెన్నరాయుడు, శ్రీనివాసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం, జులై 6 ప్రభాతవార్త :**



మండలంలోని కేసిపల్లె గ్రామ పంచాయితీ గుంత ఎంబాడి గ్రామంలో వెలసిన పురాతన శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో అమావాస్య సందర్భంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో శుద్ధిచేసి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి అభిషేకాలు నిర్వహించి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదలు అందజేశారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం, జులై 6 ప్రభాతవార్త :**



మండలంలోని చెంబకూరు పంచాయితీలో గట్టు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆషాడమాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఆలయ శుద్ధి, పుష్పాలంకరణ నిర్వహించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు. ఈ పూజల్లో అర్చకులు రామచంద్ర బట్టర్, భక్తులు అశోక్ స్వామి, చంద్రారెడ్డి, కళావతమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శనేశ్వరాలయం

**రామసముద్రం, జులై 6 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో వెలసిన శనేశ్వరాలయంలో శనేశ్వరునికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకాలు, పంచామృతాభిషేకాలు పూజారి నాగార్జున కుమారునిచే నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి నూగులు, నూనెఒత్తులు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.

## తెలంగాణ ఎన్నికల ప్రధానకార్యదర్శిగా తిరుమలరెడ్డిపల్లె వాసి

**రామసముద్రం, జులై 6 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శిగా రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లె వాసి సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. రామసముద్రం మండలం లోని తిరుమలరెడ్డిపల్లె గ్రామానికిచెందిన మాజీ ఎంపిపి సి.నారాయణరెడ్డి, శకుంతలమ్మల కుమారుడు సుదర్శన్‌రెడ్డి ఎన్నికల అధికారిగా నియమించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్ననాటిన ఉంచి విద్యాభ్యాసంలో ముందేండేవారని, సౌమ్యునిగా వ్యవహరించేవారని, పెద్దలపట్ల గౌరవంగా మెలిగేవారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారిగా నియమితులు కావడంతో కుటుంబసభ్యులు సోదరి సుభాషిణి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ పదివి రావడంపై పలువరు గ్రామంలోని ప్రజలు సంతోషంతోపాటు మండలంలోని తిరుమలరెడ్డిపల్లె గ్రామానికి మంచిపేరు తెచ్చారని కొనియాడారు.

## వారాహి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :**



వారాహి నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక దేవళం వీధిలోని సోమేశ్వరస్వామి ఆలయంలోని శ్రీ లలిత త్రిపుర సుందరి అమ్మవారికి అర్చకులు ఆలూరి ఫణికుమార్‌శర్మ ఉదయం పంచామృతాబిషేకం, వారాహి అష్టోత్తరం, లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు.

# చిట్లూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**రామాపురం, జులై 6, ప్రభాతవార్త:**

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ హరిజనవాడ సమీపంలోని వంతెన వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముందు వెళ్తున్న ట్యాంకరును కారు ఢీకొని పూజారి ఆంజనేయులు నాయక్(28), పఠాన్ అఫ్రోజ్‌ఖాన్(33), మారా బత్తుల జితేంద్రకుమార్(24), షేక్ అలీం(35) మృతి చెందగా షేక్ ఖాదర్‌బాషాకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప పట్టణానికి చెందిన వీరు కారులో కడప నుంచి బయలుదేరి శనివారం తెల్లవారుజామున 1 గంట సమయంలో రాయచోటికి వస్తుండగా రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ హరిజనవాడ సమీపంలో రాయచోటి వస్తుండగా రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ హరిజనవాడ సమీపంలోని పంచన వద్దకు రాగానే ముందు వెళ్తున్న ట్యాంకర్‌ను వెనక వైపున కారు ఢీకొంది. ఘటనా స్థలికి లక్కిరెడ్డిపల్లి సీఐ గంగనాథ బాబు, రామాపురం ఎస్సై ఎల్.వి.ప్రసాద్‌రెడ్డి, పోలీసులు, సిబ్బంది చేరుకొని కారులో మృతి చెందిన ముగ్గురిని మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఉండగా చికిత్స నిమిత్తం



108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో జితేందర్‌కుమార్ మృతి చెందాడు. మృతి చెందిన వారిని శవ పరీక్షకై రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న బంధువులు ఆసుపత్రి వద్ద మృతులను చూసి బోరున విలపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# హౌసింగ్ లేఔట్‌ను పరిశీలించిన పీడీ

**పులివెందుల, జూలై 6, ప్రభాతవార్త ః**

పులివెందుల పట్టణంలో నిర్మిస్తున్న మెగా లేఔట్‌ను శనివారం హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టరు కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాఉడతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో 8400 గృహాలు మంజూరయ్యాయని, మెగా లేఔట్‌లో 7075 గృహాలు నిర్మించడం జరుగుతోందన్నారు. ఇందుకు సంబంధించి లేఔట్‌లోని సిమెంటు, స్టీలు, ఇసుక, తదితర సామాగ్రి పరిశీలించారు. లేఔట్‌లోని మెటీరియల్ దొంగతనం కాకుండా భద్రతగా కొంతమంది సిబ్బందిని ఏర్పాటు చేయాలని పులివెందుల కమీషనరు రమణారెడ్డికి లిఖితపూర్వకంగా లేఖ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ రాజారత్నం, ఏఈలు సంజీవరెడ్డి, ప్రమోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ అదాలత్‌కు విశేష స్పందన



**పులివెందుల, జూలై 6, ప్రభాతవార్త ః**

పులివెందుల పట్టణంలోని డివిజనల్ విద్యుత్ ఇంజినీరు కార్యాలయం వద్ద విశ్రాంత జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని ప్రజలు విద్యుత్ సమస్యల గురించి అర్జీల రూపంలో వినతి పత్రాలను ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆంజనేయమూర్తి మాట్లాడుతూ విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు ఇలాంటి అదాలత్‌లో తెలియజేస్తే వాటిని ఖచ్చితంగా పరిష్కరిస్తారని, ప్రజలు ఇటువంటి అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు కూడా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. విద్యుత్ ఈఈ శ్రీనివాసులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలలో ఎప్పుడు కూడా అదాలత్ ఏర్పాటు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్‌కు భారత రత్న ఇవ్వాలి



**జమ్మలమడుగు, జులై 6, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నవభారత నిర్మాత భారత తొలి మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా జమ్మలమడుగు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ కేంద్ర కార్మికశాఖ, తపాలా, విమానయాన, రైల్వే, వ్యవసాయ, పునరావాస, రక్షణశాఖ మంత్రిగా విప్లవాత్మకమైన మార్పులతో చిరస్మరణీయమైన విజయాలను సాధించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సింగరయ్య, సమతా దళిత్ యునైటెడ్ కమిటీ అధ్యక్షులు సైమన్, పుట్టా రవి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు చిన్నయ్య, నరసింహులు, బొంతల ఓబులేసు, నాగరాజు, సుబ్బయ్య, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటటీ సభ్యులు మేకల ఆంజనేయులు, సీపీఐ నాయకులు ప్రసాద్, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నల్లప్ప, చేనేత ఐక్యవేదిక జిల్లా నాయకులు చెన్న రామయ్య, శీను, రాజేందర్ పాల్గొన్నారు.

## భూఆక్రమణ అడ్డుకున్న తహశీల్దారు

**పీలేరు, జూలై 06 ప్రభాతవార్తః**

మండలంలోని ముదుపులవేముల గ్రామం, దిగువ ఎల్లంపల్లె సమీపంలో చోటుచేసుకున్న ప్రభుత్వ భూమి ఆక్రమణను మండల తహశీల్దారు మహబూబ్‌బాషా అడ్డుకున్నారు. గత రెండు రోజులుగా స్థానిక వ్యక్తులు ప్రభుత్వ భూమిలోకి చొరబడి, సర్వే నెంబరు 1145లో ఓ గుట్టను జేసీబీఓ చదునుచేస్తున్న సమాచారం శనివారం సోషియల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. దీంతో స్థానిక తహశీల్దారు తన సిబ్బందితో కలిసి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. తహశీల్దారు రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకుని భూ ఆక్రమణను అడ్డుకున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావతమైతే చర్యలు తప్పవని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా ఎవరూ ప్రవేశించకూడదని అలా ఎవరైనా ప్రవేశిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారుతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి

**వేంపల్లె, జూలై 6, ప్రభాతవార్త ః**

ప్రతి ఒక్కరు మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలనుసారం ఏక్ పెట్ మా కి నామ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో గుంతలు తవ్వి మొక్కలు నాటడం ఎంతో శుభపరిణామం అని ఆయన అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి మాట్లాడుతూ మొక్కలు మానవాళి విడుదల చేసే వ్యర్థ రసాయనాల్లో అధిక భాగమైన కార్బన్‌డయాక్సైడ్‌ను స్వీకరించి మానవ మనుగడకు కావల్సిన ఆక్సిజన్‌ను ఇస్తాయన్నారు. ఇది సృష్టిలో చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లేశ్వరమ్మ, వృక్షశాస్త్ర అధ్యాపకుడు శ్రీకాంత్‌రెడ్డి, ఐకేసీ కోఆర్డినేటరు సతీష్, అధ్యాపకులు సుధాకర్, రాజారెడ్డి, రాధిక, ఫిజికల్ డైరెక్టరు తేజేంద్ర, అధ్యాపకేతర సిబ్బంది, గంగాద్రిరెడ్డి, సుబ్బారెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఓటమి ఎరుగని నాయకుడు బాబుజగజ్జీవన్‌రామ్

**వేంపల్లె, జూలై 6, ప్రభాతవార్త ః**

ఓటమి ఎరుగని నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబుజగజ్జీవన్‌రామ్ గొప్ప పరిపాలనాదక్షుడని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం జగజ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్ అసలైన గాంధేయవాది, సమతావాది అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీ పటిష్టతకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, ఆరుశేర్ల సుబ్బరాయుడు, మహబూబ్‌బాషా, మదార్‌బాషా, బద్రి, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

**జమ్మలమడుగు, జులై 6, ప్రభాతవార్త:**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన 38వ వర్ధంతిని శనివారం జమ్మలమడుగులో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు పాపోడు, రాజశేఖర్, శివరాం, కోట సుబ్బయ్య, గడ్డం రాముడు, మారెన్న, ఎంఆర్‌పీఎస్ నాయకులు చంద్ర పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించండి.. సురక్షితంగా గమ్యాన్ని చేరండి

**కడప లీగల్, జులై 6, ప్రభాతవార్త:**

కడప శాశ్వత లోక్ అదాలత్ మరియు పబ్లిక్ యుటిలిటీ సేవలు ఛైర్మన్ స్వర్ణప్రసాద్ న్యాయ సేవా సదన్ కడపలో ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారుల రక్షిత తలపాగ (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి పిల్ నంబరు 116/2024 అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫకృద్దీన్‌ల ఆదేశాల మేరకు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యాన్ని చేరండి అని పేర్కొన్నారు. ఈ మేరకు నగర పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీఓలు, వైద్యాధికారులు, ప్రజలు పాల్గొన్నారు



## డిప్యూటి సిఎం సెక్రటరీగా మదనపల్లె వాసి

**మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :**



ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ పర్సనల్ సెక్రటరీగా మదనపల్లెకు చెందిన జిఆర్.మదుసూదన్ నియామకం అయ్యారు. ఇతను 2018 గ్రూప్-1లో ఎంపికయ్యారు. ధర్మవరం ఆర్డీఓగా, కడప ఆర్డీఓగా బాధ్యతలు నిర్వహించారు. విధి నిర్వహనలో నిక్కచ్చిగా వ్యవహరించడం వల్ల ఆయనకు రెవెన్యూశాఖలో గుర్తింపు వచ్చింది. ఇతని స్వస్థలం తంబళ్ళపల్లె మండలం కోటకొండ గ్రామం, మదనపల్లెకు చెందిన రాజ్‌భవన్‌గ్రూప్స్ అధినేత వై.రాజా కుమార్తెను వివాహం చేసుకొన్నారు. విధి నిర్వహనలో అవినీతికి చోటు లేకుండా నిజాయితీగా వ్యవహరించడంతో పవన్‌కళ్యాణ్ అతనిని ఆకర్షించి సెక్రటరీగా నియమించుకొన్నారు. అతని నియామకంపై పలువురు అభినందనలు తెలిపారు.

## పశువైద్యశాలలో జునాసిన్ దినోత్సవం



**మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :**

పట్టణంలోని పశువైద్యశాలలో ప్రపంచ జునాసిన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ దినోత్సవం సందర్భంగా శనివారం కుక్కలకు ఉచిత రేబిస్ నిరోదక టీకాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ డివిజనల్ ఉపసంచాలకులు డాక్టర్ సత్యనారాయణ, ఏరియా ఆసుపత్రి వైద్యశాల డాక్టర్ రోహిణి, విశ్వేశ్వర్‌రెడ్డి, శీరీన్‌లారెన్స్, దివ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు,పురుగు మందుల తనిఖీ



**రైల్వేకోడూరు,జులై 6,ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు పట్టణంలోని ఎరువులు,పురుగుమందుల దుకాణాలను వ్యవసాయ కమిషనరేట్ గుంటూరు వారి ఏర్పాటు చేసిన ఉన్న పలంగా తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దుకాణాలలో స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్స్ స్టాకులను పరిశాలించడం జరిగింది. అనుమతి పొందిన ఎరువులు పురుగుమందులు షాపులో అమ్ముతున్నారా లేదా పరిశీలించడం జరిగినట్లు రైల్వేకోడూరు వ్యవసాయ అధికారి సుధాకార్ తెలిపారు. ముఖ్యంగా ఆంధ్ర ఆగ్రో ఏజన్సీస్ ఫారం 0 నిర్ణీత కాల పరిమితి ముగిసిన మహాధన్ అగ్రాటెక్ లిమిటెడ్ సరుకు గమనించినందున 6,88,100 విలువగల స్టాక్‌ను నిలుపుదల చేయడం జరిగింది అని తెలిపారు. తనిఖీల్లో సాలు రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు రామకృష్ణ నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ అధికారి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు పదవికి రాజీనామా

**వేంపల్లె, జూలై 6, ప్రభాతవార్త ః**

ఆర్జీయూకేటీ ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో డైరెక్టరుగా పనిచేస్తున్న కుమారస్వామిగుప్తా తన పదవికి శనివారం రాజీనామా చేశారు. వైఎస్ ఆర్‌సీపీ ప్రభుత్వ పాలనలో గత డిసెంబరులో కుమారస్వామి గుప్తా ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టరుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పైస్థాయి నుండి వచ్చిన ఆదేశాల మేరకు డైరెక్టరు పదవికి ఆయన రాజీనామా చేసినట్లు తెలిసింది.

## హత్యాయత్నం కేసులో నలుగురి అరెస్టు

**వేంపల్లె, జూలై 6, ప్రభాతవార్త ః**

వేంపల్లెలో శుక్రవారం సాయంత్రం తువ్వపల్లె గ్రామానికి చెందిన వేంపల్లె అజయ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తిపై హత్యాయత్నం కేసులో నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు వేంపల్లె సీఐ చాంద్‌బాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అజయ్‌కుమార్‌రెడ్డిని గుర్తు తెలియని వ్యక్తులు హాకీకర్రలు, రాళ్లతో కొట్టి చంపడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు అందిందడం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ముద్దాయిలు జి.హిదయతుల్లా, పి.శివకుమార్‌రెడ్డి, ఎం.మహేశ్వర, ఆర్.ధరణీశ్వర్‌రెడ్డిలు పులివెందులలోని శిల్పారామం రింగ్‌రోడ్డు సమీపంలో ఉండగా పట్టుకున్నట్లు తెలిపారు. రఘునాథ, తేజలను అసభ్య పదజాలంతో తిట్టారని, అంతేకాకుండా వారికి వ్యతిరేకంగా అవహేళన చేస్తూ అజయ్‌కుమార్‌రెడ్డి సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టాడని, దీంతో అతనిని హాకీ కర్రలు, రాళ్లతో కొట్టి గాయపరిచినట్లు నిందితులు తెలిపారన్నారు. ఈ దాడికి పాల్పడిన మరికొందరిని త్వరలోనే పట్టుకుని అరెస్టు చేస్తామని సీఐ వెల్లడించారు.




## మదనపల్లె పురపాలక సంఘము

ఆర్.ఓ.సి. నెం. 1394/E1/2020 తేది: 03-07-2024

**టెండరు నోటీసు (RFP)**

మదనపల్లె పురపాలక సంఘము సందు క్రింద తెలిపిన పనులకు గాను అనుభవం గల ప్రైవేటు కన్సల్టెన్సీ ల నుండి టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం. | పని పేరు |
|---|---|
| 1 | మదనపల్లె పురపాలక సంఘ కార్యాలయ భవనం క్రొత్తగా నిర్మించుటకు గాను అవసరమైన ప్లానులు, టైప్ డిజైన్, అంచనాలు తదితరములు (DPR) తయారు చేయుట |
| 2 | మదనపల్లె పట్టణంలో శాశ్వత నీటి పరిష్కారం కొరకు మదనపల్లె పరిసర ప్రాంతాలను మరియు సుదూర్ ప్రాంతాలను సర్వే చేసి పట్టణ జనాభాకు అవసరమైన నీరు సరఫరాకు గాను అవసరమైన ప్లానులు, టైప్ డిజైన్, అంచనాలు తదితరములు (DPR) తయారు చేయుట మరియు మదనపల్లె పట్టణంలో comprehensive open drainage system కు గాను అవసరమైన ప్లానులు, టైప్ డిజైన్, అంచనాలు తదితరములు (DPR) తయారు చేయుట |

సదరు పనులకు గాను టెండర్లు స్వీకరించుటకు చివరి తేది: 15-07-2024 : 04:00 PM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రపరచుటకు నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు. అనుభవం గల ప్రైవేటు కన్సల్టెన్సీ లు టెండరు రేటుతో పాటు పై తెలిపిన పనులకుగాను అవసరమైన వారి అనుభవం సర్టిఫికేట్లు జతపరచవలెను లేనిచో తిరస్కరించబడును.

సం/- కమీషనరు మదనపల్లె పురపాలక సంఘము

# సంపూర్ణత అభియాన్ కార్యక్రమం







**కడప, జూలై 6, ప్రభాతవార్త**

ఆకాంక్ష జిల్లాల లక్ష్యసాధనలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో ఎంపిక కాబడిన చింతకొమ్మదిన్నె, జమ్మలముగు బ్లాక్‌లలో ఈ నెల 5, 8వ తేదిల్లో, అలాగే 6వ తేదిన జిల్లా కేంద్రంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని సంబంధిత శాఖలైన వైద్యఆరోగ్య, శిశుసంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్య, వ్యసాయ, పట్టణాభివృద్ధి మొదలైన శాఖల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశ్యము నీటి ఆయోగ్ గుర్తించిన 6 అంశాల్లో రానున్న మూడు నెలల కాలంలో వందశాతం సంతృప్తికరస్థాయిని సాధించడమే. అందులో వైద్యం మరియు ఆరోగ్యం రంగంలో ప్రెగ్నన్స్ ఉమెన్ సమస్యలు, బాలింగ తల్లుల పోషకాహార సమస్యలు, ఎడ్యుకేషన్‌లో కనీస సదుపాయాలు, వ్యవసాయంలో సాయిల్ హెల్త్‌కార్డుల పంపిణీ, గ్రామీణాభివృద్ధి రంగాలలో ఎస్‌హెచ్‌జి గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయుట ముఖ్య ఉద్దేశ్యాలు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించుటకు ఎంపికైన బ్లాక్స్ నందు సంబంధిత శాఖల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడమైనది. అందులో భాగంగా కడపలో రాజీవ్ మార్గ్ నుండి కలెక్టర్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. స్పందన హాలు నందు సంబంధిత శాఖల యొక్క విభాగాధిపతులు మరియు సిబ్బందితో సమావేశము ఏర్పాటు చేసిన పైన తెలిపిన ఇండికేటర్స్ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సిబ్బంది అందరి చేత సంపూర్ణత అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటరావు, డిఎంఅండ్‌హెచ్‌ఓ నాగరాజు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, డిఇఓ అనురాధ, అగ్రికల్చర్ జెడి నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ పిడి ఆనంద్‌నాయక్, మెప్మా పిడి సురేష్కఉమార్, న్యూఢిల్లీ నుంచి వచ్చిన నీతి ఆయోగ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటి
## పర్యావరణాన్ని కాపాడుదాం



**మైదుకూరు జులై 6, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని జిల్లా ప్రిన్సిపల్ న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. శనివారం మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో డిఎల్ఎస్ఎ జడ్జి బాబా పక్రుద్దిన్,మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఖాజామొహినుద్దిన్‌తో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మైదుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల వెంకటయ్య,సెక్రటరీ కొట్టే జయరాం, సభ్యులు న్యాయవాదులు ఘనంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అటవిశాఖ అధికారులతో పాటు సిబ్బంది మరియు డిఎస్పి వెంకటేశులు, మైదుకూరు రూరల్ సిఐ శ్రీనాథ్‌రెడ్డి, అర్బన్ సిఐ ఎపి మస్తాన్, తహసిల్దార్, మునిసిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

## 10వతేదిన మైదుకూరు మండల సమావేశం,

**మైదుకూరు జున్ 6, ప్రభాతవార్త :**

ఈ నెల 10వతేదిన మద్యాహ్నం 2గంటల 30నిమిషములకు మైదుకూరు మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరం నందు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించునున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫజుల్ రహిమాన్ తెలిపారు. ఈ సమావేశంనకు మండల స్థాయి అధికారులు, మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక వర్గ సభ్యులు హాజరుకావలసినదిగా కోరారు.

### ఏపి మోడల్ స్కూలుకు
## ఆర్టిసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయండి



**లక్కిరెడ్డిపల్లె, జులై 06, ప్రభాతవార్త:**

మండలంలోని ఏపీ మోడల్ విద్యార్థి కోసం ఏర్పాటు చేయాలని శనివారం రవాణా క్రీడల యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి మంత్రికి వినత పత్రం సమర్పించారు సందర్భంగా ప్రినిసిపల్ ఏపీ మోడల్ స్కూల్లో 700 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి పాఠశాలకు వస్తున్నారని దూర ప్రాంతాలైన పందిళ్ళపల్లి కోనంపేట పాలెం గొల్లపల్లి గాలీవీడు మండలాల నుంచి విద్యార్థులకు పాఠశాలకు రావాడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్సు సర్వీసును ఏర్పాటు చేస్తే విద్యార్థులు సకాలంలో పాఠశాలకు వస్తారని వినతి పత్రంలో మంత్రికి తెలియజేశారు వెంటనే స్పందించిన మంత్రి రాయచోటి డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి త్వరలో లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్కు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగయ్య ఉపాధ్యాయులు నిత్యము శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

**ప్రొద్దుటూరు, జూలై 06 ప్రభాతవార్తః**



తెలుగుదేశం పార్టీ బీసీ నేత, శ్రీకష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలుగా ప్రతి శనివారం, పౌర్ణమిరోజున పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు వెయ్యిమంది పాల్గొన్నట్లు తెలిపారు. తన తండ్రి చల్లా శివరామయ్య ఆశయాల మేరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా చదువుకోలేని పేద విద్యార్థులకు తన వంతు సాయం అందిస్తూ వారి ఉన్నత విద్యను అభ్యసించేందుకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నవారు అన్నదాతగా నిలిచిన చల్లా రాజగోపాల్‌ను కొనియాడారు. ప్రతి వారం తమకు సంతప్తిగా భోజనం ఏర్పాటు చేస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేలా భగవంతుడు ఆయనకు శక్తిని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాసయాదవ్, జయచంద్ర, సీతంపల్లె రమణప్రసాద్ రామయ్యగౌడ్ శివ రామచంద్ర రాజు నల్లం రవిశంకర్, చంద్రబాబు యేసునాథరెడ్డి, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ప్రాయులు బాబు జగ్జీవన్ రామ్



**కడప కార్పొరేషన్, జులై 6, ప్రభాతవార్త:**

భారతదేశ మాజీ ఉప ప్రదాని బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం కడప నూతన కలెక్టర్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆరీఫుల్లా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మహోన్నత వ్యక్తిని బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లేష్, అబ్దుల్, కరీముల్లా పాల్గొన్నారు.

## నియోజకవర్గంకు పూర్వవైభవాన్ని తీసుకొస్తా



**పీలేరు, జూలై 06 ప్రభాతవార్తః**

నియోజకవర్గంలోని గుర్రంకొండలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకుంటూ నియోజకవర్గంలోని పలు అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పూర్వ వైభవాన్ని తీసుకొస్తానని తెదేపా జాతీయప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా శనివారం గుర్రంకొండ మండలంలో పర్యటించారు. పట్టణంలోని మార్కెట్‌యార్డు వద్ద స్వర్గీయ నల్లారి అమరనాథరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి ప్రభుత్వంలో భూ దందాలు, అక్రమ కట్టడాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు వ్యక్తిగత కక్షలు తప్ప మరేమీ కనిపించలేదని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ప్రజలు తిరుగులేని తీర్పునిచ్చారన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష నాయకులకు ప్రజలతో పని ముగిసింది కేవలం గన్‌మెన్‌లతో పనిపడిందని కనీసం తమ నియోజకవర్గంలో పర్యటించే అర్హత కోల్పోయారన్నారు. కూటమి అభ్యర్థుల సంక్షేమం నియోజకవర్గ అభివద్ధి దిశగా ముందుకు పోతామన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పలు సమస్యలు తమదష్టికి రావడంతో అందరికి సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యకు పరిష్కారమార్గం చూపిస్తానని తెలియజేశారు. అనంతరం మండల శాఖాధికారులతో సమావేశమైయ్యారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎన్నో ఒత్తిళ్లకు లోనయ్యారని నాకు తెలుసు కానీ ఇప్పటికైనా ప్రజల కోసం పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించి అందరికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బీజేపీ, జనసేన శ్రేణులు నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వరద

**ప్రొద్దుటూరు, జూలై 06 ప్రభాతవార్తః**



ప్రొద్దుటూరులోని రవాణాశాఖకు చెందిన ఆర్డీవో కార్యాలయాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి శనివారం ఆకస్మికంగా తనికీచేశారు. ఈసందర్భంగా ఆయన రవాణాశాఖలో జరుగుతున్న వాహానాల రిజిస్ట్రేషన్ ట్రాన్సర్స్ లైసెన్సులు తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులపై కార్యాలయానికి వచ్చిన అర్జీదారులను అధికారులు ఎవరైనా లంచం అడుగుతున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ఎలాంటి లంచాలకు పాల్పడకుండా ఉండాలని ఆదేశించారు. ఒకవేళ లంచాలు తీసుకుంటున్నారని అర్జీదారులు ఫిర్యాదుచేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి జగజ్జీవన్‌రావు

**పీలేరు, జూలై 07 ప్రభాతవార్తః**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావు అని ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకష్ణ మాదిగ కొనియాడారు. ఎమ్మార్పీయస్, ఎంఎస్పీ నియోజకవర్గం ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి వేడుకలు పీలేరు పట్టణం స్థానిక మోడల్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకష్ణ మాదిగ హాజరై జగజ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు మాజీ భారత ఉప ప్రధాని మాజీ రైల్వేశాఖ మంత్రిగా ఉంటూ వ్యవసాయ రంగంలో నూతన మార్పులు తీసుకొచ్చినటువంటి గొప్ప మేధావి, భావితరాలకు ఉపయోగపడే విధంగా ఆయన ఆలోచన విధానాన్ని ఆశయాలను కొనసాగిస్తామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షులు చరణ్‌కుమార్, ఎంఎస పీ సీనియర్ నాయకులు గండికోట హుస్సేనయ్య, నాగరాజా, తాతయ్య ప్రసాద్, మామిడి చెట్టుబాషా బాబు, ముత్తయ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వార్షికోత్సవ సందర్భంగా పేదలకు అన్నదానం

**ప్రొద్దుటూరు, జూలై 06 ప్రభాతవార్తః**




ప్రొద్దుటూరులోని గౌతమి విద్యాసంస్థల అధినేత నాగూర్‌దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని ఆంజినేయస్వామి దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమంలో సుమారు 350 మంది పాల్గొని తమ సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్నదాత నాగూర్‌కు కతజ్ఞతలు తెలుపుతూ వారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల కో డైరెక్టర్ శైలుష నూరు బాషా దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల దస్తగిరి, కళాశాల సిబ్బంది రఫీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### డ్రగ్స్ అలవాటుతో మనుషుల
## జీవితాలు నిలువెల్లా కృంగిపోతాయి

**రాయచోటి, జులై 6, ప్రభాతవార్త:**

మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై స్థానిక మాసాపేట సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం ఉపాధి కల్పన మరియు శిక్షణ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సంయుక్తంగా ఒక సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా సూపరింటెండెంట్ వాల్మీకి శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్ శ్రీమతి హిమబిందు మరియు స్టెప్ మేనేజర్ వెంకట సుబ్బరాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటుతో మనుషుల జీవితాలు నాశనం అవుతాయని నిలువెల్లా కృంగిపోతారని పేర్కొన్నారు. మంచి అలవాట్లు, ఉన్నతాశయాలను అలవరుచుకోవాలని తెలిపారు. దేశంలో 50 శాతం పైబడిన యువత ఉన్నారని వీరిపై మాదకద్రవ్యాల ప్రభావం నానాటికి పెరిగిపోతోందని తెలిపారు. యువత మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు శెట్టిం ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులలో స్ఫూర్తిని నింపేందుకు
## దాతలు ముందుకు రావడం అభినందనీయం



**బద్వేలు, జూలై 6 ప్రభాతవార్త :**

విద్యార్థులకు విద్యపై మక్కువ పెంచి వారిలో స్ఫూర్తిని నింపేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మానుగుంట రవిశంకర్ పేర్కొన్నారు. శనివారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని శీలంవారిపల్లె, వల్లెలవారిపల్లె లో రవిశంకర్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ సాయిశ్రీలక్ష్మి సహకారంతో విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. కార్యక్రమానికి టీడీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు వెంగళరెడ్డి, వార్డు కౌన్సిలర్ వరలక్ష్మి, ఎంఈవో రఘురాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మంచి అవకాశాలు ఉన్నాయని, అలాగే ఇలా దాతలు అందించే సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు భవిష్యత్తులో వారు కూడా విద్యాభివృద్ధికి తమవంతు తోడ్పాటు నందించాలని ఆకాంక్షించారు. అనంతరం సాయి శ్రీలక్ష్మి దాతృత్వాన్ని కొనియాడారు. అనంతరం సాయిశ్రీలక్ష్మి మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం తనకెంతో సంతృప్తినిస్తోందని, తన తండ్రి మల్లికార్జున సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశికళ, రామచంద్రయ్య, ఉమామహేశ్వరి, పాఠశాల విద్యాకమిటి చైర్మన్‌లు బాలక్రిష్ణ, పార్వతి, టీడీపీ నాయకులు శంకర్‌రెడ్డి, ప్రభాకర్, సుబ్బారెడ్డి, కొండయ్య, ఓబుల్‌రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.





తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా
రాయచోటి కలెక్టరేట్, రాయచోటి అర్బన్, రాయచోటి క్రైం, బి.కొత్తకోట, గుర్రంకొండ, కలకడ, కురబలకోట, పెద్దమండెం, సుండుపల్లె, మంగంపేట, వాయల్పాడు, పెద్దతిప్పసముద్రం

కడప జిల్లా
కడప కలెక్టరేట్, కడప అర్బన్, వల్లూరు, చెన్నూరు, కాశినాయన, జమ్మలమడుగు అర్బన్, మైలవరం, యర్రగుంట్ల

మీ పూర్తి బయోడేటాతో 8వ తేది సోమవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086